# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 127 శనివారం 14-02-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## కల్వకుర్తిలో ప్రభంజనం సృష్టించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఘనవిజయం...





13 కాంగ్రెస్. 5 బిజెపి 3 బిఆర్ఎస్. 1 స్వతంత్ర అభ్యర్థి.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి:-

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా 13 కాంగ్రెస్. 5 బిజెపి 3 బిఆర్ఎస్. 1 స్వతంత్ర అభ్యర్థి. కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్. మార్కెట్ కమిటీ ఛైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్. ఛైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్. గెలుపొందిన 13 మంది కౌన్సిలర్లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీలో పాల్గొని విజయవంతంగా ర్యాలీని ముగించారు.

## హస్తం నా నేస్తం అంటూ ఆశీర్వదించిన ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపిన....



21 వ వార్డు కౌన్సిలర్ మబ్బు రామరాజు...

159 ఓట్లతో పై చేయి...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

శుక్రవారం మున్సిపాలిటీ ఎన్నికలలో ఫలితాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో చేతి గుర్తు విజయం. కల్వకుర్తి పట్టణంలోని21వ ఇందిరానగర్ కౌన్సిలర్ మబ్బు రామరాజు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై 159 ఓట్ల తో భారీ గెలుపు. హస్తం నా నేస్తం అంటూ గెలిపించిన ప్రతి కుటుంబానికి ప్రతి ఓటర్ ఇంటికెళ్లి వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన మబ్బు రామరాజు కౌన్సిలర్. ఇంద్రానగర్ కాలనీలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్ళ కుటుంబాలు ఘన స్వాగతం పలుకుతూ కౌన్సిలర్ కు మరియు కౌన్సిలర్ కు సహకరించిన వారికి శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు గజమాలతో పూలదండలతో స్వీట్స్ తో. శుభాకాంక్షలు తెలిపారు కాలనీవాసులు. ఈ కార్యక్రమంలో పోల ప్రవీణ్. షాకీర్. శ్రీనివాసులు. జర్నలిస్ట్ శేఖర్. రామకృష్ణ. ఆనంద్. మహేష్. వంశి యాదవ్. గాంధీ. గన్ని. సిరిసనగండ్ల శ్రీనివాసులు. రమేష్ యాదవ్. ఖాదర్. ముజ్జు. శివ ప్రసాద్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ హస్తగతం



లెక్కింపు ప్రక్రియ తొలుత పోస్టల్ బ్యాలెట్లతో ప్రారంభమైంది. అనంతరం సాధారణ బ్యాలెట్ బాక్సులను టేబుళ్ల వద్దకు చేరుస్తారు. ఓట్లను విడదీసే క్రమంలో పారదర్శకత కోసం అధికారులు ఒక ప్రత్యేక పద్ధతిని అనుసరిస్తున్నారు. మొదట బ్యాలెట్లను 25 చొప్పున కట్టలుగా కడతారు. వార్డులోని అన్ని పోలింగ్ స్టేషన్ల బ్యాలెట్లను ఒకే డ్రమ్ములో వేసి కలిపేస్తారు. ప్రతి రౌండ్‌లోనూ డ్రమ్ నుంచి 1,000 బ్యాలెట్లను తీసి టేబుళ్లకు పంపిస్తారు. అభ్యర్థుల వారీగా ఓట్లను వేరు చేసేందుకు ప్రత్యేక కంపార్ట్‌మెంట్‌లున్న చెక్క ట్రేలను ఉపయోగిస్తారు. ప్రతి బ్యాలెట్ పేపర్‌ను ఏజెంట్లకు చూపిస్తూ.. నోటా చెల్లని ఓట్లను వేరు చేస్తారు. ప్రతి అభ్యర్థికి 100 ఓట్లు రాగానే ఒక కట్టగా కట్టి, మిగిలిన ఓట్ల వివరాలను స్లిప్పులపై నమోదు చేస్తారు. ప్రతి రౌండ్ ముగియగానే ఏజెంట్ల సమక్షంలో ఫలితాలను షీట్లలో నమోదు చేసి, సంతకాలు తీసుకున్న తర్వాతే అధికారికంగా ప్రకటిస్తారు. విజేతలకు వెంటనే ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారు.

తెలంగాణలోని 7 నగరపాలక సంస్థలు , 116 పురపాలికల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. 123 కేంద్రాల్లో లెక్కింపు చేపట్టగా..మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. అనంతరం సాధారణ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. వెబ్‌కాస్టింగ్, 144 సెక్షన్ మధ్య పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం కల్లా పురపాలికలు, సాయంత్రానికి కార్పొరేషన్ల ఫలితాలు వెలువడనున్నాయి.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేకెత్తించిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఏడు నగరపాలక సంస్థల్లోని 412 డివిజన్లు, 116 పురపాలికల్లోని 2,569 వార్డుల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 123 కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి అధికారులు లెక్కింపు ప్రక్రియను మొదలుపెట్టారు. మధ్యాహ్నం కల్లా మున్సిపాలిటీల ఫలితాలపై స్పష్టత రానుండగా... సాయంత్రం లోపు కార్పొరేషన్ల పూర్తి ఫలితాలు వెలువడే ఛాన్స్ ఉంది. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పకడ్బందీ చర్యలు చేపట్టింది.

కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ విధించి, భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రతి కౌంటింగ్ హాల్ వద్ద, స్ట్రాంగ్ రూమ్‌ల వెలుపల వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్లతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారులు నేరుగా ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. కేంద్రంలోకి కేవలం గుర్తింపు కార్డులు ఉన్న కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లను మాత్రమే అనుమతిస్తారు. సెల్ ఫోన్లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి నిరాకరించారు.

మున్సిపాలిటీల్లో ఒకటి, రెండు రౌండ్లలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి కానుంది. వార్డు, డివిజన్‌కు వేర్వేరుకో ఒక్కో టేబుల్ చొప్పున ఏర్పాటు చేశారు. ఒక్కో రౌండ్‌లో వేయి ఓట్ల చొప్పున లెక్కిస్తారు. మున్సిపాలిటీల్లోని చాలా వార్డుల్లో ఉదయం 11 గంటల లోపే ఫలితాలు రానున్నాయి. అలంపూర్‌లో 7,104 ఓట్లు పోలవ్వగా.. దాని ఫలితం మొదటగా మొదటి రౌండ్‌లోనే వచ్చే ఛాన్సుంది. అక్కడ పది వార్డులు ఉండగా పది టేబుళ్లు ఏర్పాటు చేశారు. కాగా, ఈ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. పంచాయతీ ఫలితాల్లో మాదిరిగానే అధికార కాంగ్రెస్ హవా కొనసాగుతుందా..? కారు జోరు చూపిస్తుందా..? కమల వికాసం ఉంటుందా..? అనేది మరికొద్ది గంటల్లే తేలనుంది.

### ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ హహా..

ఫిబ్రవరి 11న పోలింగ్ జరగ్గా.. పోలింగ్ ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయి. ఎగ్జిట్ పోల్స్‌లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పీపుల్స్ పల్స్ సంస్థ అభిప్రాయపడింది. 123 మున్సిపాలిటీలకు గాను కాంగ్రెస్ 68-76 స్థానాలను కైవసం చేసుకునే ఛాన్స్ ఉందని చెప్పింది. బీఆర్ఎస్ పార్టీ 29-36, బీజేపీ 3-5 స్థానాల్లో గెలవనుందని అంచనా వేసింది. ఓట్ల శాతం పరంగా చూస్తే కాంగ్రెస్ పార్టీ 36 శాతం ఓట్లు, బీఆర్ఎస్ 29.7 శాతం, బీజేపీ 19.3 శాతం ఓట్లను సాధించే ఛాన్స్ ఉందని చెప్పింది. వార్డుల వారీగా చూసినట్లయితే.. మొత్తం 2,569 వార్డులలో కాంగ్రెస్ 1210-1290 స్థానాల్లో విజయం సాధిస్తుందని..బీఆర్ఎస్ 860-930 స్థానాల్లో గెలుపొందే ఛాన్స్ ఉందని చెప్పింది.

## ఇండిపెండెంట్ అభ్యర్థి సంచలన డిమాండ్..



జనగామ మున్సిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్, బీజేపీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి అవసరం పడింది. అయితే ఉన్న ఒక్క స్వతంత్ర అభ్యర్థిని తమకే మద్దతు తెలపాలంటూ రెండు పార్టీలు పోటాపోటీకి దిగాయి. ఈ నేపథ్యంలోనే అతడిని లాక్కెళ్లేందుకు అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు వాగ్వాదానికి దిగడం సంచలనంగా మారింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా కొన్ని చోట్ల తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. హంగ్ సూచనలు కనిపించిన మున్సిపాలిటీల్లో ఇండిపెండెంట్‌లకు అన్ని పార్టీలు గాలం వేస్తున్నాయి. ఛైర్‌పర్సన్ పీఠం కైవసం చేసుకునేందుకు ఆయా పార్టీలు ఏం చేయడానికైనా సిద్ధం అవుతున్నాయి.

2లో

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు కొత్త తలనొప్పి..

మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ప్రధాన పార్టీలకు స్వతంత్ర అభ్యర్థుల రూపంలో కొత్త తలనొప్పులు వచ్చి పడ్డాయి. ఆయా మున్సిపాలిటీల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలిచినప్పటికీ.. విజయానికి కావాల్సిన సీట్లు రాకపోవడంతో.. ఇప్పుడు ఆ పార్టీలకు స్వతంత్రుల మద్దతు అవసరమైంది. ఈ నేపథ్యంలోనే ఇండిపెండెంట్లుగా పోటీ చేసి గెలిచిన వారికి బాగా డిమాండ్ పెరిగింది. దీంతో వాళ్లు.. తమకు ఏ పార్టీ అయితే ఛైర్మన్ పదవి ఇస్తుందో ఆ పార్టీకే మద్దతు తెలుపుతామని గొంతెమ్మ కోరికలు కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని.. మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. అదే సమయంలో కార్పొరేషన్లలో కూడా అధిక వార్డులను హస్తం పార్టీ నేతలే గెలుచుకున్నారు. కానీ కొన్ని మున్సిపాలిటీలు మాత్రం హంగ్ వచ్చాయి.

2లో

## మున్సిపాలిటీ ఎన్నికల్లో వికసించిన కమలం.



కల్వకుర్తి పట్టణంలో బిజెపి పార్టీ కమలం పువ్వు గెలుపొందిన అభ్యర్థుల భారీ ర్యాలీ ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని 22 వార్డులలో ఉండగా అందులో 5 వార్డుల్లో బిజెపి ప్రభంజనం సృష్టించింది ఛైర్మన్ అభ్యర్థి రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గెలుపొందిన ఐదుగురు ఒకటవ వార్డు కౌన్సిలర్ శ్రీరాములు. రెండవ వార్డ్ కౌన్సిలర్ రేణుక. 11వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ. 12వ వార్డు కౌన్సిలర్ జ్యోతి రాంభూపాల్ రెడ్డి. బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## ఈ రైతు పంట పండింది..



అనంతపురం జిల్లాలో ఓ మిరప రైతు పంట పండింది. వద్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే మిరప రైతు డబ్బీ డ్రై మిరపను పండించారు. ఈ మిరప పంటను కర్ణాటకలోని బ్యాడిగి మార్కెట్ తరలించగా.. మార్కెట్లో గురువారం రికార్డు స్థాయి ధర పలికింది. క్వింటాల్ మిర్చి ఏకంగా రూ.87,786 పలికింది. దీంతో రైతును మార్కెట్ అధికారులు, వ్యాపారులు, తోటి రైతులు సన్మానించారు. పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించారు. అనంతపురం జిల్లాకు చెందిన ఓ మిరప రైతు పంట పండింది. రాయదుర్గం మండలంలోని వద్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే రైతు పండించిన మిరపకు రికార్డు ధర లభించింది. తిప్పేస్వామి పండించిన డబ్బీ డ్రై మిరప.. రికార్డు స్థాయిలో క్వింటాల్ ధర రూ.87,786 పలికింది. కర్ణాటకలోని హవేరి జిల్లాలో ఉన్న బ్యాడిగి వ్యవసాయ మార్కెట్‌లో తిప్పేస్వామి పండించిన డబ్బీ డ్రై మిరపకాయలు ..

2లో

## ఇండిపెండెంట్ అభ్యర్థి సంచలన డిమాండ్..



జనగామ మున్సిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్, బీజేపీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి అవసరం పడింది. అయితే ఉన్న ఒక్క స్వతంత్ర అభ్యర్థిని తమకే మద్దతు తెలపాలంటూ రెండు పార్టీలు పోటాపోటీకి దిగాయి. ఈ నేపథ్యంలోనే అతడిని లాక్కెళ్లేందుకు అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు వాగ్వాదానికి దిగడం సంచలనంగా మారింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా కొన్ని చోట్ల తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. హంగ్ సూచనలు కనిపించిన మున్సిపాలిటీల్లో ఇండిపెండెంట్‌లకు అన్ని పార్టీలు గాలం వేస్తున్నాయి. ఛైర్‌పర్సన్ పీఠం కైవసం చేసుకునేందుకు ఆయా పార్టీలు ఏం చేయడానికైనా సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే క్యాంపు రాజకీయాలకు తెరలేపిన పార్టీలు.. అభ్యర్థులు చేజారిపోకుండా వారిని రహస్య ప్రాంతాలకు తరలిస్తున్నాయి. ఇక ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. జనగామ మున్సిపల్ ఎన్నికల ఫలితాల వెల్లడి సందర్భంగా కౌంటింగ్ సెంటర్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. రెండు పార్టీలకు చెందిన అభ్యర్థులు దాదాపు సమానంగా విజయం సాధించడంతో మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు రెండు పార్టీలు మేజిక్ ఫిగర్ కోసం అన్ని ప్రయత్నాలు చేపట్టాయి. రెండు పార్టీలకు సమాన సీట్లు రావడంతో.. 15వ వార్డులో విజయం సాధించిన ఇండిపెండెంట్ అభ్యర్థి పాండు ఇప్పుడు కింగ్ మేకర్‌గా మారారు. దీంతో అతడి మద్దతును పొందేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే పాండును తమ వాహనాల్లో ఎక్కించుకుని అక్కడి నుంచి బయటికి తరలించేందుకు అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు తోసుకోవడంతో ఘర్షణకు దిగారు. దీంతో అక్కడ తీవ్ర తోపులాట జరిగి పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. రెండు పార్టీలు తన కోసం ఘర్షణ పడుతుండటంతో.. ఇప్పుడు కింగ్ మేకర్‌గా ఉన్న ఇండిపెండెంట్ అభ్యర్థి పాండు సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన మద్దతు ఇవ్వాలంటే మున్సిపల్ ఛైర్మన్ పదవి తనకే ఇవ్వాలని ఆయన పట్టుబడుతున్నారు. దీంతో రెండు పార్టీల నేతలు ఆయనకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా.. తన డిమాండ్‌కు వారు ఒప్పుకోకపోవడంతో తీవ్ర అసహనానికి గురైన పాండు.. అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్ర అయోమయంలో పడ్డారు. మరోవైపు.. కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో రంగంలోకి దిగిన పోలీసులు.. అదనపు బలగాలను మోహరించి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. లాఠీలతో ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు.. కౌంటింగ్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు ప్రకటించారు.

## సోషల్ మీడియాను షేక్ చేస్తున్న కోవా బన్ అంశం..



మేడారం కోవా బన్ వ్యవహారం తెలుగు రాష్ట్రాలలో చర్చనీయాంశమైంది. చిరు వ్యాపారిపై యూట్యూబ్ ఛానెల్ తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే రాజకీయ నేతల నుంచి కూడా ఆ చిరు వ్యాపారికి మద్దతు లభిస్తోంది. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ మంత్రి పరిటాల సునీత తనయుడు శ్రీరామ్ కూడా కోవా బన్ వ్యాపారికి సంఘీభావం తెలిపారు. అలాగే అతనికి మద్దతుగా నిలుస్తున్న నెటిజన్లను సైతం అభినందించారు. మానవత్వం మిగిలే ఉందని నిరూపిస్తున్నారని ప్రశంసించారు. కోవా బన్ వ్యవహారం.. ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశమైంది. చిరు వ్యాపారికి మద్దతుగా నెటిజన్లతో పాటుగా రాజకీయ నాయకులు కూడా ముందుకు వస్తున్నారు. అతనికి సంఘీభావంగా పోస్టులు పెడుతున్నారు. మద్దతు తెలుపుతున్న వారికి అభినందనలు తెలియజేస్తున్నారు. టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ మంత్రి పరిటాల సునీత తనయుడు పరిటాల శ్రీరామ్ కూడా కోవా బన్ వ్యాపారికి మద్దతు తెలిపారు. అతనికి సంఘీభావంగా తమ అధికారిక ఎక్స్ ఖాతా నుంచి ట్వీట్ చేశారు.

**అసలేమైందంటే?**

తెలంగాణలో మేడారం జాతర అత్యంత వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. జాతర సందర్భంగా పలువురు చిరు వ్యాపారులు పొట్ట కూటి కోసం స్టాళ్లు ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకున్నారు. ఈ విధంగానే ఏపీలోని రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ చిరు వ్యాపారి కూడా మేడారం జాతరలో చిన్న స్టాల్ ఏర్పాటు చేసుకున్నారు. రూ. 10లకు కోవా బన్ విక్రయిస్తూ నాలుగు రాళ్లు సంపాదించుకునే ప్రయత్నం చేశారు. అయితే ఈ కోవా బన్ వ్యాపారిపై ఓ యూట్యూబ్ ఛానెల్ సంధించిన ప్రశ్నలు.. ఇప్పుడు నెట్టింట ఆగ్రహావేశాలకు కారణమవుతున్నాయి. ఇంత తక్కువ ధరకు కోవా బన్ ఎలా అమ్ముతున్నావ్.. ఏదైనా కలిపావా.. అంటూ యూట్యూబర్ వరుస ప్రశ్నలు సంధించారు. తన అనుమానాలకు తోడు ఆ ట్యూబర్.. చిరు వ్యాపారి మతాన్ని కూడా లాగారు. ఈ కోవా బన్ నువ్వు తింటావా.. అంటూ ప్రశ్నలు వర్షం కురిపించటంతో ఆందోళనకు గురైన ఆ చిరు వ్యాపారి.. భయపడిపోయాడు. తాను ఎలాంటి కల్తీ చేయలేదని నిరూపించుకునేందుకు యూట్యూబర్లు ప్రశ్నిస్తున్న సమయంలోనే కోవా బన్ తిన్నారు. అయితే ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. నెటిజన్లు యూట్యూబ్ ఛానెల్ మీద మండిపడుతున్నారు. ఛానెల్ వ్యూస్, లైకుల కోసం కష్టపడి వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారి గౌరవాన్ని ఇలా దెబ్బతీస్తారా అంటూ మండిపడుతున్నారు. వేలాదిమంది ఆ చిరు వ్యాపారికి మద్దతుగా నిలిచారు. సొంతూరి ప్రజలు కూడా ఆ వ్యాపారికి మద్దతుగా నిలుస్తున్నారు.

**కోవా బన్ వీడియో .. స్పందించిన టీడీపీ నేతలు**

మరోవైపు ఈ వ్యవహారంపై టీడీపీ నేతలు కూడా స్పందిస్తున్నారు. టీడీపీ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి. ధర్మవరం టీడీపీ ఇంఛార్జి పరిటాల శ్రీరామ్ కూడా ఈ విషయం మీద స్పందించారు. ఆకలికి కులం ఉండదు, ఆత్మగౌరవానికి మతం ఉండదు, కష్టానికి పార్టీ రంగు ఉండదంటూ టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి చిరు వ్యాపారికి మద్దతుగా నిలిచారు. సోషల్ మీడియాలో తిరుగుతున్నది ఒక వార్త కాదని.. ఒక కుటుంబం పరువు అని పేర్కొన్నారు. ఒక వ్యక్తిని టార్గెట్ చేసి మాట్లాడటం సులువని.. కానీ ఆ వ్యక్తి వెనక ఉన్న బాధను చూడడానికి, సహాయం చేయడానికి ధైర్యం కావాలని అన్నారు. నిజ నిజాలు తెలుసుకోకుండా కష్టపడి కుటుంబం కోసం జీవనం సాగిస్తున్న ఒక వ్యక్తిపై సొంత లాభం కోసం నిందలు వేయడం చాలా బాధాకరమంటూ ట్వీట్ చేశారు. కోవా బన్ వ్యాపారికి అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతల తెలియజేసిన శబరి.. మనలో ఇంకా మానవత్వం మిగిలే ఉందని మీరందరూ నిరూపించారంటూ ట్వీట్ చేశారు. మరోవైపు కష్టపడి పనిచేసుకొని కుటుంబాన్ని పోషించుకునే ప్రతీ ఒక్కరినీ గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని పరిటాల శ్రీరామ్ అన్నారు. కోవా బన్ అమ్ముకునే పేద చిరు వ్యాపారి జీవితాన్ని ఇలా రోడ్డుపైకి లాగడం దారుణమని.. యూట్యూబ్‌లో వ్యూస్, లైక్స్ కోసం కొందరు ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు. వీలైతే పేద వారి పక్షాన నిలబడాలి కానీ ఇలా గొంతు నొక్కడం సరైంది కాదన్నారు. ఆ చిరు వ్యాపారికి మద్దతుగా నిలుస్తున్న వారికి పరిటాల శ్రీరామ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఈ రైతు పంట పండింది..



అనంతపురం జిల్లాలో ఓ మిరప రైతు పంట పండింది. వద్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే మిరప రైతు డబ్బీ డ్రై మిరపను పండించారు. ఈ మిరప పంటను కర్ణాటకలోని బ్యాడిగి మార్కెట్ తరలించగా.. మార్కెట్లో గురువారం రికార్డు స్థాయి ధర పలికింది. క్వింటాల్ మిర్చి ఏకంగా రూ.87,786 పలికింది. దీంతో రైతును మార్కెట్ అధికారులు, వ్యాపారులు, తోటి రైతులు సన్మానించారు. పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించారు. అనంతపురం జిల్లాకు చెందిన ఓ మిరప రైతు పంట పండింది. రాయదుర్గం మండలంలోని వద్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే రైతు పండించిన మిరపకు రికార్డు ధర లభించింది. తిప్పేస్వామి పండించిన డబ్బీ డ్రై మిరప.. రికార్డు స్థాయిలో క్వింటాల్ ధర రూ.87,786 పలికింది. కర్ణాటకలోని హవేరి జిల్లాలో ఉన్న బ్యాడిగి వ్యవసాయ మార్కెట్‌లో తిప్పేస్వామి పండించిన డబ్బీ డ్రై మిరపకాయలు ..ఈ రికార్డు ధర పలికాయి. దీంతో తోటి రైతులు, మార్కెట్ అధికారులు, వ్యాపారులు తిప్పేస్వామికి సన్మానం చేశారు. నాణ్యమైన మిరప పండించారంటూ పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించారు. వద్రవన్నూరు రైతులు సుమారు 2 టన్నుల మిరపను బ్యాడిగి మార్కెట్‌కు తరలించారు. మంచి ధర పలకటంతో మిరప రైతులు సంబరాలు చేసుకున్నారు. మరోవైపు గత రెండేళ్లుగా మిరప రేట్లు చతికిలపడ్డాయి. ఇటీవల మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో మిరప రైతులు సంతోషంలో ఉన్నారు. మిరపలో రకాన్ని అనుసరించి రెండేళ్లతో పోలిస్తే ఈ సారి నాణ్యత ప్రకారం ఒక్కో రకం మిరప రూ.7000 నుంచి రూ.8000 వరకూ పెరిగింది. దీంతో రైతులు ఆశగా ఉన్నారు. మిర్చి ధరలు నేలచూపులు చూడటంతో రెండు ఏళ్లుగా రైతులు నష్టపోయారు. దీంతో ఈసారి మిరప సాగుకు చాలా మంది రైతులు ఆసక్తి చూపించలేదు. దీంతో ఉత్పత్తి తగ్గింది. దీనికి తోడు మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలతో పాటు పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలోనూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. దీంతో మిరప పంట దిగుబడి మరింత తగ్గింది. దీంతో ఈసారి మిరపకు డిమాండ్ పెరుగుతుందని వ్యాపార వర్గాలు చెప్తున్నాయి.

**డబ్బీ డ్రై మిరపకాయలకు ఎందుకింత డిమాండ్..**


మరోవైపు డబ్బీ డ్రై మిరపకాయలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. వీటిని కర్ణాటకలోని బ్యాతగిరి ప్రాంతంలో ఎక్కువగా పండిస్తారు. నాణ్యమైన, మంచి రంగును కలిగి ఉంటాయి. తక్కువ కారం, ఎక్కువ సువాసన ఉండటంతో డబ్బీ డ్రై మిరపకాయలకు డిమాండ్ ఎక్కువ. డబ్బీ డ్రై మిరపకాయల పొడిని సాంబార్, పచ్చళ్ల తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. వీటిలో కూడా ఏ, ఏప్లస్ గ్రేడ్ అనే రెండు రకాలు ఉంటాయి. సాంబార్, మసాలా పొడులు, చట్నీలలో ఎక్కువగా ఈ మిరపకాయల పొడిని ఉపయోగిస్తుంటారు. సాధారణ మిరపకాయలతో పోలిస్తే ముదురు ఎరుపు రంగంలో కాస్త లావుగా ఉండటంతో పాటుగా డబ్బా ఆకారంలో ఉండటంతో వీటికి ఆ పేరు వచ్చింది.

## కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఎర్రజెండా..




కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఎర్రజెండా ఎగిరేందుకు సమయం ఆసన్నమైంది. అత్యధిక స్థానాల్లో గెలిచిన సీపీఐ కార్పొరేటర్ అభ్యర్థులు.. మేయర్ కుర్చీపై కన్నేశారు. కూనంనేని సాంబశివరావు నియోజకవర్గంలో.. సీపీఐ ఘన విజయం ఆ పార్టీలో సరికొత్త జోష్‌ను నింపింది. ఇక కాంగ్రెస్ పార్టీతో పొత్తు లేకుండా టీడీపీతో కలిసి పోటీ చేసిన సీపీఐ.. ఘన విజయం సాధించి హస్తం పార్టీకి షాక్ ఇచ్చారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సంచలనం చోటు చేసుకుంది. ఎవరూ ఊహించని విధంగా కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ పార్టీ ఘన విజయం సాధించింది. కొత్తగూడెం కార్పొరేషన్‌లోని అత్యధిక వార్డుల్లో విజయం సాధించిన ఎర్రదళం.. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు రెడీ అయింది. అయితే మెజార్టీకి అవసరమైన స్థానాలు రాకపోవడంతో.. సీపీఐకి ఇతర పార్టీల మద్దతు అవసరం కానుంది. సీపీఐ ఏకైక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇలాఖాలో ఆ పార్టీ మేయర్ పీఠాన్ని దక్కించుకోనుండటంతో.. ఆ పార్టీ వర్గాల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. మొత్తం 60 వార్డులకు గానూ 25 వార్డుల్లో సీపీఐ విజయం సాధించింది. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ–టీడీపీ కూటమిగా పోటీ చేయగా.. సీపీఐ 22 వార్డులను గెలుచుకుంది. ఇక అధికార కాంగ్రెస్ పార్టీకి 22, బీఆర్ఎస్ పార్టీకి 8, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 6 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు. కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు మేజిక్ ఫిగర్ 31 కాగా.. సీపీఐ పార్టీకి మరో 9 కార్పొరేటర్ల మద్దతు అవసరం కానుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు సీపీఐ పార్టీకి ఏ పార్టీ మద్దతు తెలుపుతుంది అనేది ఆసక్తికరంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ పూర్తిగా మద్దతు తెలపడంతో కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సీటును ఆ పార్టీకి ఇచ్చింది. ఈ కొత్తగూడెం అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విజయం సాధించి.. ఏకైక సీపీఐ ఎమ్మెల్యేగా తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు కొత్తగూడెం కార్పొరేషన్‌లో కూడా సీపీఐ విజయం సాధించడంతో మళ్లీ సీపీఐ–కాంగ్రెస్ నేతృత్వంలో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటారా లేదా అనేది చూడాల్సి ఉంది. అయితే సీపీఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమకు సరైన గౌరవం కల్పించలేదని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీతో పొత్తు లేకుండా టీడీపీతో కలిసి పోటీ చేసినట్లు వివరించారు. దీన్ని బట్టి చూస్తుంటే.. సీపీఐ కాంగ్రెస్ పార్టీతో కలుస్తుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకుండానే సీపీఐ పార్టీ.. కొత్తగూడెంలో అత్యధిక కార్పొరేటర్లను గెలిపించుకోవడంతో.. ఎర్రసైన్యంలో నూతనోత్తేజం నెలకొంది. మరోవైపు.. సీపీఐ పార్టీ తమ పాత మిత్రుడైన బీఆర్ఎస్‌తో కలిసి కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని దక్కించుకుంటుందని ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం సీపీఐకి 25 స్థానాలు, బీఆర్ఎస్‌కు 9 స్థానాలు ఉండటంతో ఈ రెండు పార్టీలు కలిస్తే.. సులువుగా మేయర్ కుర్చీని దక్కించుకోవచ్చని భావిస్తున్నారు. అయితే దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇక వామపక్ష పార్టీ అయిన సీపీఎం, ఐదుగురు స్వతంత్రులు సీపీఐకి మద్దతు పలికినా.. మేయర్ సీటును దక్కించుకోవచ్చనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.

## ఇండిపెండెంట్ అభ్యర్థి సంచలన డిమాండ్..



మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ప్రధాన పార్టీలకు స్వతంత్ర అభ్యర్థుల రూపంలో కొత్త తలనొప్పులు వచ్చి పడ్డాయి. ఆయా మున్సిపాలిటీల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలిచినప్పటికీ.. విజయానికి కావాల్సిన సీట్లు రాకపోవడంతో.. ఇప్పుడు ఆ పార్టీలకు స్వతంత్రుల మద్దతు అవసరమైంది. ఈ నేపథ్యంలోనే ఇండిపెండెంట్లుగా పోటీ చేసి గెలిచిన వారికి బాగా డిమాండ్ పెరిగింది. దీంతో వాళ్లు.. తమకు ఏ పార్టీ అయితే ఛైర్మన్ పదవి ఇస్తుందో ఆ పార్టీకే మద్దతు తెలుపుతామని గొంతెమ్మ కోరికలు కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని.. మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. అదే సమయంలో కార్పొరేషన్లలో కూడా అధిక వార్డులను హస్తం పార్టీ నేతలే గెలుచుకున్నారు. కానీ కొన్ని మున్సిపాలిటీలు మాత్రం హంగ్ వచ్చాయి. ఆ మున్సిపాలిటీల్లోని వార్డుల్లో ఓటర్లు అటు కాంగ్రెస్ పార్టీకి కాకుండా.. ఇటు బీఆర్ఎస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వకపోవడంతో.. సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆ మున్సిపాలిటీల్లో గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతు ఇప్పుడు తప్పనిసరిగా మారింది. తమ మద్దతు అవసరం కావడంతో.. స్వతంత్ర అభ్యర్థులకు భారీగా డిమాండ్ నెలకొంది. మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో క్యాంపుల రాజకీయాలు ఇప్పటికే తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే గెలిచిన వారు చేజారిపోకుండా ఉండేందుకు అన్ని పార్టీలు తమ అభ్యర్థులను క్యాంపులకు తరలించాయి. ఎవరికీ తెలియకుండా రహస్య ప్రాంతాలకు తీసుకెళ్లాయి. ఇక హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో మెజారిటీ మార్కును అందుకునేందుకు ఇతర పార్టీలు, మరీ ముఖ్యంగా స్వతంత్ర అభ్యర్థులకు గాలం వేస్తున్నాయి. తమ పార్టీకి మద్దతు తెలిపిన వారికి భారీగా ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఏది అడిగినా చేసే విధంగా వారిని బుజ్జగిస్తూ.. తమ వైపు లాక్కునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే.. ఇదే అదునుగా భావిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థులు.. గొంతెమ్మ కోరికలకు తెరలేపుతున్నారు. తమకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తమ మద్దతు కావాలంటే.. తామే మున్సిపల్ ఛైర్మన్ కుర్చీలో కూర్చుంటామని తేల్చి చెబుతున్నారు. దీంతో ఆయా పార్టీలు తలలు పట్టుకుంటున్నాయి. ఇన్ని రోజులు తమ పార్టీ కోసం పనిచేసి.. తమ పార్టీ గుర్తు మీద ఎన్నికల్లో పోటీ చేసి కౌన్సిలర్లుగా గెలిచిన వారిని కాదని.. ఇప్పుడు మద్దతు తెలిపిన వ్యక్తికి మున్సిపల్ ఛైర్మన్ పదవిని ఎలా కట్టబెడతామని అయోమయంలో పడ్డాయి. అంతేకాకుండా ఒకవేళ వారికి మున్సిపల్ ఛైర్మన్ పదవిని అప్పగించినా.. ఆ తర్వాత తమ పార్టీ నుంచి జంప్ అయితే పరిస్థితి ఏంటి అనేది కూడా ఆలోచన చేస్తున్నాయి. అంతమందిని గెలిపించుకున్నా.. మెజార్టీ మార్కును అందుకోకపోవడంతో.. ఆయా మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పరిస్థితి చాలా దారుణంగా మారింది. దాదాపు ఇప్పటివరకు వెల్లడైన ఫలితాలను బట్టి చూస్తుంటే.. రాష్ట్రవ్యాప్తంగా 12 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. దీంతో ఆ మున్సిపాలిటీ పరిధిలో జోరుగా అభ్యర్థులను కొనుగోలు చేసే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మొత్తం 11 మంది ఇండిపెండెంట్లు పోటీ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ధీటుగా ప్రచారం చేసిన ఏడో వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్.. తన సీటులో గెలుపొందారు. అలియాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా.. అందులో కాంగ్రెస్ పార్టీ 8 వార్డులు.. బీఆర్ఎస్ 7 వార్డులు, బీజేపీ 3 వార్డులు.. ఒక వార్డులో బీఎస్పీ విజయం సాధించాయి. ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన గాదె వెంకటేష్ మద్దతు కీలకంగా మారింది. దీంతో ఆయనను ఒప్పించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రయత్నాలు చేయగా.. మున్సిపల్ ఛైర్మన్ పదవిని తనకు ఏ పార్టీ ఇస్తే వారికే తాను మద్దతు తెలుపుతానని గాదె వెంకటేష్ తేల్చి చెప్పడంతో పార్టీలకు పెద్ద షాక్ తగిలినట్లయింది. మరోవైపు.. జనగామ మున్సిపాలిటీలోనూ ఇదే రకమైన పరిస్థితి నెలకొంది. జనగామలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సమాన వార్డుల్లో విజయం సాధించగా.. 15వ వార్డులో గెలిచిన స్వతంత్ర అభ్యర్థి పాండు మద్దతు రెండు పార్టీలకు కీలకంగా మారింది. దీంతో అతడి మద్దతు పొందేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు.. పాండును తమ వాహనాల్లో ఎక్కించుకుని తీసుకెళ్లేందుకు ఘర్షణకు దిగడంతో అక్కడ ఉద్రిక్తత చెలరేగింది. అయితే తనకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇస్తానంటేనే ఏ పార్టీకైనా మద్దతు పలుకుతానని చెప్పడంతో వారు షాక్‌కు గురయ్యారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడని సస్పెండ్..

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తన భార్య తరఫున ప్రచారంలో పాల్గొన్నట్లు ఓ కానిస్టేబుల్‌పై ఆరోపణలు రాగా.. అతడిని సస్పెండ్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా వెలువడిన ఫలితాల్లో.. ఆ సస్పెండ్ అయిన కానిస్టేబుల్ భార్య విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన ఆ కానిస్టేబుల్ భార్య.. తన ప్రత్యర్థిపై గెలుపొందారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనంగా మారిన కానిస్టేబుల్ సస్పెన్షన్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున గీతాంజలి పోటీ చేశారు. అయితే గీతాంజలి భర్త రమేష్ కానిస్టేబుల్ కాగా.. ఆయన కూడా ప్రచారంలో పాల్గొన్నట్లు పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందింది. చేర్యాల మండలం కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా రమేష్ పని చేస్తున్నాడు. దీంతో విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు.. ఆ కానిస్టేబుల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌ను నిరసిస్తూ.. ఆ కానిస్టేబుల్, తన భార్య, కుటుంబ సభ్యులతో ఆందోళన చేపట్టడంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఇక తాజాగా వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో గీతాంజలి గెలిచారు. చేర్యాల మున్సిపాలిటీ 2వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తరఫున కమలాపురం గీతాంజలి పోటీ చేయగా.. తాజా ఫలితాల్లో ఆమె విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన ముస్త్యాల తేజపై 223 ఓట్ల తేడాతో గెలిచారు. కమలాపురం గీతాంజలికి 620 ఓట్లు పోల్ కాగా.. ముస్త్యాల తేజకు కేవలం 397 ఓట్లు పడ్డాయి. ఇక మూడో స్థానంలో ఉన్న బీజేపీ అభ్యర్థి చండ స్వరూప షారోన్‌కు కేవలం 14 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో కమలాపురం గీతాంజలి ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు. అయితే ఇటీవల తన భర్తను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు రావడంపై బీఆర్ఎస్ అభ్యర్థి కమలాపురం గీతాంజలి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. తన ఎన్నికల ప్రచారంలో తన భర్త ప్రచారంలో పాల్గొనలేదని.. డీసీపీ తిట్టినందుకు ఆయన కళ్లు తిరిగి పడిపోయాడని తెలిపారు. ఈ నేపథ్యంలోనే తన భర్తను ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించామని.. తాను పోటీలో నిల్చున్నందుకే తన భర్తను కానిస్టేబుల్ విధుల నుంచి సస్పెండ్ చేశారని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్తను విధుల నుంచి సస్పెండ్ చేయడం కాంగ్రెస్ నేతలు చేస్తున్న కక్షపూరిత చర్యల్లో భాగమని.. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు.



# నమీబియాపై మ్యాచ్ భారత్‌కు ఓ వార్నింగ్..

భారత్ వరుస విజయాలు సాధించినా, బ్యాటింగ్‌లో స్థిరత్వం లోపిస్తోంది. అమెరికా, నమీబియాతో మ్యాచ్‌లలో వికెట్ల పతనం జట్టును ఇబ్బంది పెట్టింది. ఇప్పుడు కొలంబోలో పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లో బలమైన స్పిన్ అటాక్ భారత్‌కు పెద్ద సవాల్ కానుంది. ప్రేమదాస స్టేడియం పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉండటంతో, భారత బ్యాట్స్‌మెన్ జాగ్రత్తగా ఆడాల్సిన అవసరం ఉంది. లేదంటే మరోసారి కూలిపోవడం ఖాయం. ఫిబ్రవరి 15న భారత్ – పాకిస్తాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026లో ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా భారత జట్టు బ్యాటింగ్ మాత్రం ఆందోళన కలిగిస్తోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా అర్ధ సెంచరీలు సాధించినా.. మొత్తం బ్యాటింగ్ యూనిట్ ఆశించిన స్థాయిలో నిలకడ చూపించలేకపోయింది. భారత్ ఇప్పటివరకు యూఎస్ఏ, నమీబియా జట్లపై విజయాలు సాధించింది. ముంబైలోని వాంఖడే, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ పిచ్‌లు బ్యాటింగ్‌కు పూర్తిగా అనుకూలంగా లేకపోవడం కూడా భారత్‌కు సవాలుగా మారింది. అమెరికాతో మ్యాచ్‌లో 77 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయిన భారత్, ఒక్కసారిగా వికెట్లను కోల్పోయింది. ఆ మ్యాచ్‌లో ప్రత్యర్థి బౌలర్ మార్పుల వేగంతో భారత్‌ను ఇబ్బంది పెట్టాడు. ఆ సమయంలో కెప్టెన్ సూర్యకుమార్ కీలక ఇన్నింగ్స్‌తో జట్టును గట్టెక్కించాడు. నమీబియాతో మ్యాచ్‌లోనూ భారత బ్యాటింగ్ లైనప్ అలానే పతనమైంది. నమీబియా కెప్టెన్ ఎరాస్మస్, బెర్నాడ్ బౌలింగ్ దెబ్బకు భారత బ్యాటర్లు వికెట్లు చేజార్చుకున్నారు. ఎరాస్మస్ స్లింగింగ్ యాక్షన్, లాంగ్ డెలివరీలు గతంలో కేదార్ జాదవ్, రియాన్ పరాగ్ శైలిని గుర్తు చేశాయి. ఒక డెలివరీని అంపైర్ రాడ్ టక్కర్ డెడ్ బాల్‌గా ప్రకటించడంతో చిన్న వివాదం కూడా జరిగింది. ఇప్పుడు భారత్ ఎదుర్కోబోయే అసలైన సవాల్ పాకిస్తాన్ స్పిన్ దాడి. కొలంబోలోని ఆర్ ప్రేమదాస్ స్పిన్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. పాకిస్తాన్ జట్టులో షాదాబ్ ఖాన్, అబ్రార్ అహ్మద్, సైమ్ అయూబ్, మొహమ్మద్ నవాజ్, ఉస్మాన్ తారిక్ మొత్తం ఐదుగురు స్పిన్నర్లు ఉన్నారు. యూఎస్ఏ మీద జరిగిన మ్యాచ్‌లో ఈ ఐదుగురే కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా ఉస్మాన్ తారిక్ బౌలింగ్ శైలి ఎరాస్‌మస్‌ను పోలి ఉండటంతో, భారత్ మరోసారి ఇబ్బంది పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. నమీబియా మ్యాచ్ చివర్లో రనౌట్‌లతో పాటు వరుస వికెట్లు పడటం కూడా టీమ్ మేనేజ్‌మెంట్‌ను ఆలోచనలో పడేసింది. ఇప్పటివరకు ప్రత్యర్థి జట్లు ఈ అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోలేకపోయాయి. కానీ పాకిస్తాన్ అంత తేలికగా వదిలిపెట్టే జట్టు కాదన్నది నిజం.



# భారత్-పాక్ మ్యాచ్‌కి ముందు అశ్విన్ మంచి ఐడియా..



ఇండియా ఉ పాక్ టీ 20 వరల్డ్ కప్ మ్యాచ్ ముందు పాకిస్తాన్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ బౌలింగ్‌ను ఎదుర్కోవడానికి రవిచంద్రన్ అశ్విన్ ఓ చట్టబద్ధమైన వ్యూహం సూచించారు. తారిక్ డెలివరీకి ముందు ఆగినప్పుడు బ్యాటర్లు వెనక్కి వెళ్లి అంపైర్‌పై ఒత్తిడి తేవచ్చని చెప్పాడు. ఇలా చేస్తే బౌలర్ రిథమ్ దెబ్బతిని, భారత్‌కు లాభం చేకూరుతుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ఈ వ్యూహం అమలైతే మ్యాచ్‌లో కీలక మలుపు తిప్పే అవకాశం ఉంది. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026లోనే అత్యంత హై ఓల్టేజ్ మ్యాచ్ భారత్ – పాకిస్తాన్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అన్న టెన్షన్ నుంచి మొత్తానికి బయటపడినా.. ఇప్పుడు పాకిస్తాన్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ రూపంలో ఇరు జట్ల మధ్య హీట్ పెరిగే అవకాశం ఉంది. ఉస్మాన్ తారిక్ బౌలింగ్ యాక్షన్‌పై ఇటీవల వస్తున్న విమర్శలే అందుకు కారణం. అయితే, ఉస్మాన్ తారిక్ బౌలింగ్ చేసే సమయంలో రూల్ బుక్ ఉపయోగించాలంటూ అశ్విన్ సలహా ఇచ్చాడు. ఇండియాఉపాకిస్తాన్ కీలక మ్యాచ్‌కు ముందు టీమ్ ఇండియాకు మాజీ స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఓ ఆసక్తికరమైన సలహా ఇచ్చారు. పాకిస్తాన్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ వినూత్న బౌలింగ్ యాక్షన్‌ను ఎదుర్కోవడానికి 'రూల్ బుక్' ఆధారంగా వ్యూహం అమలు చేయాలని సూచించారు. తారిక్ బౌలింగ్‌లో చేతిని వంచి, కొద్దిసేపు ఆగి బంతి విసిరే ప్రత్యేక శైలి ఉంది. ఇదే శైలి భారత్ బ్యాటర్లకు పెద్ద సవాల్‌గా మారుతోంది. ఇటీవల నమీబియా కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ కూడా ఇలాంటి యాక్షన్‌తో భారత్‌ను ఇబ్బంది పెట్టాడు. తన యూట్యూబ్ షోలో మాట్లాడిన అశ్విన్ "తారిక్ ఆగి బౌలింగ్ చేయడం అతని సహజ శైలి. ఇది నిబంధనలకు విరుద్ధం కాదు. కానీ బ్యాటర్‌కు కూడా హక్కులు ఉన్నాయి" అని చెప్పారు. తారిక్ డెలివరీకి ముందు ఆగినప్పుడు, బ్యాటర్ బ్యాటింగ్ పొజిషన్ నుంచి తప్పుకోవచ్చని అశ్విన్ వివరించారు. "బంతి ఎప్పుడు వస్తుందో తెలియక వెనక్కి వెళ్లాను అని బ్యాటర్ చెప్పవచ్చు. ఇది చట్టబద్ధమే" అని తెలిపారు. ఇలా బ్యాటర్లు పదేపదే వెనక్కి వెళ్తే, అంపైర్‌పై ఒత్తిడి పెరుగుతుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. అప్పుడు అంపైర్ ముందుగా బౌలర్‌ను హెచ్చరించే అవకాశం ఉంటుందని చెప్పాడు. దాంతో తారిక్‌పై మానసిక ఒత్తిడి పెరిగి, అతని రిథమ్ దెబ్బతినవచ్చని విశ్లేషించాడు. "ఇది పెద్ద మ్యాచ్. తారిక్ ప్రధాన అస్త్రం. అలాంటి సమయంలో అతను తన యాక్షన్ మార్చుకోవాల్సి వస్తే, పాకిస్తాన్‌కు అది నష్టమే అవుతుంది" అని అశ్విన్ అన్నాడు. అయితే భారత బ్యాటర్లు నిజంగా ఈ వ్యూహాన్ని అమలు చేస్తారా? లేదా అన్నది వేచి చూడాల్సిందే అని కూడా పేర్కొన్నారు. కొలంబో స్పిన్‌కు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో అశ్విన్ సూచన భారత్‌కు కీలకంగా మారే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# డబుల్ సూపర్ ఓవర్‌లో సౌతాఫ్రికా విజయం!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో సౌతాఫ్రికా సంచలన విజయాన్ని అందుకుంది. ఉత్కంఠకే ఊపిరి అందని మ్యాచ్‌లో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్-డీలో భాగంగా అహ్మదాబాద్ వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరిగిన తమ రెండో లీగ్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా డబుల్ సూపర్ ఓవర్‌లో గెలుపొందింది. పొట్టి ప్రపంచకప్ చరిత్రలోనే ఈ ఫీట్ సాధించిన తొలి జట్టుగా సఫారీ టీమ్ చరిత్రకెక్కింది. ఆసాంతం ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల స్కోర్లు టై కాగా.. సూపర్ ఓవర్ ద్వారా ఫలితాన్ని తేల్చాల్సి వచ్చింది. సూపర్ ఓవర్‌లో కూడా స్కోర్లు టై కావడంతో డబుల్ సూపర్ ఓవర్ ఆడించాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 187 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్(41 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59), ర్యాన్ రికెల్టన్(28 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించారు. అఫ్గాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్(3/41) మూడు వికెట్లు తీయగా.. రషీద్ ఖాన్(2/28) రెండు వికెట్లు పడగొట్టాడు. ఫజలక్ ఫరూఖీ ఒక వికెట్ తీసాడు. అనంతరం అఫ్గానిస్థాన్ 19.4 ఓవర్లలో సరిగ్గా 187 పరుగులకే ఆలౌటైంది. రెహ్మానుల్లా గుర్బాజ్(42 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్స్‌లతో 84) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. ఆఖరి ఓవర్‌లో అఫ్గానిస్థాన్ విజయానికి 13 పరుగులు అవసరం కాగా.. రబడా వరుసగా నోబాల్, వైడ్ వేసాడు. రెండో బంతిని నూర్ అహ్మద్ సిక్సర్ తరలించగా.. నాలుగో బంతిని మరో నోబాల్ వేసాడు. ఈ బంతికి మూడు పరుగులు వచ్చాయి. దాంతో చివరి రెండు బంతుల్లో 2 పరుగులు అవసరం కాగా.. నాలుగో బంతికి సింగిల్ తీసిన అనంతరం డబుల్ తీసే ప్రయత్నంలో ఫజలక్ ఫరూఖి రనౌటయ్యాడు. దాంతో స్కోర్లు సమమయ్యాయి. లుంగి ఎంగిడి వేసిన తొలి సూపర్ ఓవర్‌లో అఫ్గాన్ 17 పరుగులు చేయగా.. సౌతాఫ్రికా కూడా సరిగ్గా 17 పరుగులే చేసింది. ఫజలక్ ఫరూఖి వేసిన ఈ ఓవర్‌లో బ్రేవిస్ సిక్స్ బాది ఔటవ్వగా.. స్టబ్స్ ఫోర్‌తో పాటు ఆఖరి బంతికి సిక్స్ బాది స్కోర్లు సమం చేశాడు. రెండో సూపర్ ఓవర్‌లో అజ్మతుల్లా బౌలింగ్‌లో స్టబ్స్ ఒక సిక్స్, మిల్లర్ రెండు సిక్స్‌లతో సౌతాఫ్రికా 23 పరుగులు చేసింది. అఫ్గానిస్తాన్ మాత్రం 19 పరుగులే చేసి ఓటమిపాలైంది. కేశవ్ మహరాజ్ వేసిన ఈ ఓవర్‌లో గుర్బాజ్ వరుసగా మూడు సిక్స్‌లు బాదినా ఫలితం లేకపోయింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే డబుల్ సూపర్ ఓవర్ ద్వారా విజయం సాధించిన తొలి జట్టుగా సౌతాఫ్రికా చరిత్రకెక్కింది.

# పాకిస్థాన్ తొండాట..



పాకిస్థాన్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ బౌలింగ్ శైలిపై క్రికెట్ అభిమానులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. అతని శైలి త్రో బౌలింగ్‌లా ఉందని ఆరోపిస్తున్నారు. బౌలింగ్ చేసే సమయంలో అతను చేతిని ఆపి మరి బౌలింగ్ చేస్తున్నాడని, ఈ బౌలింగ్‌ను ఎలా అనుమతించారని ఐసీసీని నిలదీస్తున్నారు. అతని బౌలింగ్ గల్లీ క్రికెటర్ బౌలర్‌ను తలపిస్తుందని కామెంట్ చేస్తున్నారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికాతో కొలంబో వేదికగా జరిగన మ్యాచ్‌లో బరిలోకి దిగిన ఉస్మాన్ తారిక్(3/27) మూడు వికెట్లతో సత్తా చాటాడు. తన వినూత్నమైన బౌలింగ్‌తో అమెరికా పతనాన్ని శాసించాడు. అతని ప్రదర్శన కంటే బౌలింగ్ శైలి ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఇది తొండాట అని, అతని బౌలింగ్‌ను పరీక్షించాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.

## అనుమానస్పద శైలి..

టీ20 ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లోనూ అతని బౌలింగ్‌కు కామెరూన్ గ్రీన్ కూడా షాకయ్యాడు. అతని బౌలింగ్‌పై సందేహం వ్యక్తం చేశాడు. అయితే అతని బౌలింగ్‌పై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. మిస్టరీ స్పిన్నర్ అయిన ఉస్మాన్ తారిక్.. బంతిని విసిరే ముందు తన చేతులను విభిన్న కోణాల్లో తిప్పుతూ.. బ్యాటర్ దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తాడు. అతని యాక్షన్‌లో ఒక రకమైన 'హెజిటేషన్'ఉంటుంది. ఆగి ఆగి వేయడం వల్ల బ్యాటర్ టైమింగ్‌ను దెబ్బతింటుంది. ఐసీసీ నిబంధనల ప్రకారం, బంతిని విడుదల చేసే సమయంలో బౌలర్ చేయి 15 డిగ్రీల కంటే ఎక్కువ వంగకూడదు. ఉస్మాన్ తారిక్ యాక్షన్‌లో చేయి వంగడం లేదని ప్రాథమికంగా తేలడంతో అతనికి అనుమతి లభించింది. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) సమయంలో అతని బౌలింగ్ యాక్షన్ గురించి కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. అతను బంతిని విసురుతున్నాడని ఆరోపించారు. గతంలో ఒకసారి అతని యాక్షన్‌పై అనుమానాలు రావడంతో 'సస్పీషియస్ బౌలింగ్ యాక్షన్'కింద రిపోర్ట్ అయ్యింది. కానీ, అతను తన యాక్షన్‌ను సరిదిద్దుకుని మళ్ళీ మైదానంలోకి వచ్చాడు.

## బ్యాటర్లకు కష్టం..

ఉస్మాన్ తారిఖ్ చాలా వేగంగా ఫ్లిప్పర్లు, క్యారమ్ బాల్స్ వేయగలడు. బంతిని విడుదల చేసేటప్పుడు అతని చేయి చాలా కిందకు ఉంటుంది, దీనివల్ల బంతి తక్కువ ఎత్తులో వచ్చి బ్యాటర్‌ను ఇబ్బంది పెడుతుంది. బ్యాటర్లు అతని వేళ్లను చూసి బంతి ఏ దిశలో వస్తుందో కనిపెట్టడం చాలా కష్టం. ఈ కారణాలతోనే ఉస్మాన్ తారిఖ్‌ను పాకిస్థాన్ తమ జట్టులోకి తీసుకుంది. అతని బౌలింగ్ యాక్షన్‌పై మ్యాచ్ రిఫరీ అభ్యంతరం చెప్పేంత వరకు బౌలింగ్ చేస్తూనే ఉంటాడు.

# అతనొక్కడికే పెళ్లాన్ని కలిసే అవకాశం!



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఉన్న సౌకర్యం మరే ఆటగాడికి లేదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. మ్యాచ్ ఆడుతూనే పెళ్లాన్ని కలిసే అదృష్టం బుమ్రా ఒక్కడికి మాత్రమే ఉందని చెబుతున్నారు. బుమ్రా సతీమణి సంజన గణేశన్ స్టార్ స్పోర్ట్స్ ప్రజెంటర్ కావడంతో ఆమెను మైదానంలోనే కలిసే అవకాశం అతనికి దక్కుతుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భాగంగా నమీబియాతో మ్యాచ్ సందర్భంగా కూడా సంజనా గణేశన్, బుమ్రా కలిసి మాట్లాడుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.

## మ్యాచ్ ఆడుతున్నా పెళ్లాన్ని కలిసే అదృష్టం..

'బుమ్రా భయ్యా రూటే సెపరేటు.. గ్రౌండ్‌లోనే సతీమణితో ముచ్చట్లు'అని ఒకరంటే.. లక్ అంటే బుమ్రాదే భయ్యా.. మ్యాచ్ జరుగుతుండగానే పెళ్లాన్ని కలవొచ్చని మరొకరు కామెంట్ చేస్తున్నారు. 'ఒకవైపు వికెట్లు.. మరోవైపు ముచ్చట్లు: బుమ్రా రేంజే వేరప్పా', 'ఫీల్డ్‌లో బుమ్రా యార్కర్లు.. మైక్ పట్టుకుని భార్య పలకరింపులు.. మామూలు కిక్కు కాదు ఇది', 'డ్యూటీలో ఉన్నా పెళ్లాన్ని కలిసే అదృష్టం.. బుమ్రా నువ్వు తోపు సామీ' అని ఫన్నీ క్యాప్షన్స్ ఇస్తున్నారు. మరే భారత ఆటగాడికి కూడా బుమ్రాలా సతీమణిని కలిసే అవకాశం లేదు.

## బీసీసీఐ కఠిన ఆంక్షలు..

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 సందర్భంగా భారత ఆటగాళ్లతో వారి సతీమణులు ప్రయాణించేందుకు బీసీసీఐ నిరాకరించింది. జట్టు ప్రయోజనమే ముఖ్యమని భావించిన బీసీసీఐ.. టోర్నీ ముగిసే వరకు కుటుంబ సభ్యులను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ స్పెషల్ రిక్వెస్ చేసినా..బీసీసీఐ కనుకరించలేదు.బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పరాజయం తర్వాత ఆటగాళ్లను ఉద్దేశించి బీసీసీఐ 10 కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. ఇందులో ఫ్యామిలీ మెంబర్స్‌పై ఆంక్షలు విధించడం ఒకటి. 45 రోజులకు మించిన విదేశీ పర్యటనల్లో 15 రోజుల్లో మాత్రమే కుటుంబ సభ్యులను అనుమతిస్తామని స్పష్టం చేసింది. సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ జరుగుతుండటంతో కుటుంబ సభ్యులకు అనుమతి లేకుండా పోయింది. స్వంత ఖర్చులతో ఆటగాళ్లు తమ కుటుంబ సభ్యులను తెచ్చుకోవచ్చని, కానీ వేరే హోటల్స్‌లో బస ఏర్పాటు చేయాలని సూచించింది. బుమ్రా సతీమణి స్పోర్ట్స్ యాంకర్ కావడంతో అతనికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయిందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

## సీక్రెట్ లవ్ స్టోరీ..

ఓ ఇంటర్వ్యూ సందర్భంగా సంజనా గణేశన్‌తో బుమ్రాకు పరిచయమైంది. సంజనా గణేశన్ ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ కావడంతో ఐపీఎల్, ఇతర సిరీస్‌ల సందర్భంగా ఈ ఇద్దరూ తరుచుగా కలుస్తుండేవారు. పరిచయం కాస్త స్నేహంగా మారి ప్రేమకు దారితీసింది. వీరిద్దరూ తమ ప్రేమ విషయాన్ని పెళ్లి వరకు చాలా రహస్యంగా ఉంచారు. కనీసం సోషల్ మీడియాలో కూడా ఎక్కడా క్లూ ఇవ్వలేదు. 2021 మార్చి 15న ఈ ఇద్దరూ పెళ్లి చేసుకున్నారు. గోవాలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య ఈ వివాహం జరిగింది. ఈ జంట 2023లో తల్లిదండ్రులుగా ప్రమోషన్ పొందారు. వీరు తమ కుమారుడికి 'అంగద్ బుమ్రా అని పేరు పెట్టారు. సంజనా గణేశన్ మోడలింగ్ నుంచి యాంకరింగ్ వైపు వచ్చింది. ఆమె 2014 మిస్ ఇండియా ఫైనలిస్ట్‌గా నిలిచింది.




# అల్లు శిరీష్ పెళ్లి వేడుకలు మొదలు..



అల్లు శిరీష్ వివాహ వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. అరవింద్ నివాసంలో సంప్రదాయబద్ధంగా పసుపు దంచుడు కార్యక్రమం నిర్వహించారు. తన ప్రేయసి నయనికతో మార్చి 6, 2026న శిరీష్ వివాహం జరగనుంది. అదే రోజు అల్లు అర్జున్ – స్నేహారెడ్డి వివాహ వార్షికోత్సవం కావడం విశేషం. ఇటీవల దుబాయ్‌లో ప్రీ-వెడ్డింగ్ వేడుకలు జరిపిన శిరీష్, తాజా కార్యక్రమానికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అది వైరల్‌గా మారింది. అల్లు కుటుంబానికి చెందిన హీరో అల్లు శిరీష్ త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్న సంగతి తెలిసిందే.. నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడిగా, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమ్ముడిగా సినీ అభిమానులకు పరిచయమైన శిరీష్ ఇప్పటివరకు బ్యాచిలర్ జీవితాన్ని ఎంజాయ్ చేస్తూ వచ్చారు. ఇప్పుడు తన జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభించేందుకు సిద్ధమవుతూ వైవాహిక బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. శిరీష్ తన చిరకాల స్నేహితురాలు నయనికని పెళ్లాడబోతున్నారు. వీరి నిశ్చితార్థం గతేడాది అక్టోబర్ నెలలో ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో జరిగిన ఆ వేడుక అప్పట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వీరి ముహూర్తం మార్చి 6న నిర్ణయించారు. ఇక్కడ ఆసక్తికర అంశం ఏమిటంటే, అల్లు అర్జున్ ఉ స్నేహారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం కూడా అదే రోజు కావడం. అన్నయ్య పెళ్లిరోజునే తమ్ముడు పెళ్లి జరగనుండటం అల్లు కుటుంబానికి మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోనుందని అభిమానులు భావిస్తున్నారు. అల్లు శిరీష్ పెళ్లి వేడుకకు సమయం దగ్గర పడుతుండటంతో ఇప్పటికే వేడుకలు మొదలయ్యాయి. ఇటీవల దుబాయ్‌లో ప్రీ-వెడ్డింగ్ సెలబ్రేషన్స్ నిర్వహించగా తాజాగా హైదరాబాద్‌లోని అల్లు అరవింద్ నివాసంలో సంప్రదాయబద్ధంగా 'పసుపు దంచుడు' కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణంగా హల్దీ పేరుతో గ్రాండ్‌గా చేసుకునే వేడుకను సింపుల్‌గా, ఇంటి వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను శిరీష్ స్వయంగా సోషల్ మీడియాలో పంచుకోవడంతో అది నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వేడుకలో అల్లు కుటుంబ సభ్యులతో పాటు మెగా కుటుంబానికి చెందిన పలువురు కూడా పాల్గొన్నారు. చిరంజీవి సతీమణి సురేఖ, పెద్దకుమార్తె సుష్మిత, కోడలు ఉపాసన సహా ఇతర బంధువులు, చిన్నారులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంట్లోనే సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుక అల్లు కుటుంబంలో పెళ్లి సందడిని స్పష్టంగా చూపించింది. శిరీష్ పెళ్లి చేసుకోబోయే నయనిక గురించి కూడా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తల కుటుంబానికి చెందిన ఆమెతో శిరీష్‌కు చాలా కాలంగా పరిచయం ఉంది. ఈ నేపథ్యంలోనే ఇరు కుటుంబాల అనుమతితో ఇద్దరూ ఒక్కటయ్యేందుకు సిద్ధమయ్యారు. అల్లు వారింట పెళ్లి వేడుకలు మొదలుకావడంతో మెగా ఫ్యాన్స్, నెటిజన్లు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు చెబుతున్నారు.



# చూపులతోనే కవ్విస్తున్న సంయుక్త మీనన్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఎక్కడ చూసినా సంయుక్త మీనన్ పేరు మారుమోగిపోతోంది, కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా తన నటనతో అటు క్లాస్ ఇటు మాస్ ప్రేక్షకులను మెప్పిస్తున్న ఈ కేరళ కుట్టి అతి తక్కువ సమయంలోనే తెలుగు సినీ పరిశ్రమలో ఒక వెలుగు వెలుగుతోంది, వరుస విజయాలను అందుకుంటూ 'గోల్డెన్ లెగ్' అనే బిరుదును సార్థకం చేసుకున్న సంయుక్తను నిర్మాతలు తమ సినిమాల్లో లక్కీ మాస్కట్‌గా భావిస్తున్నారు. ఆమె నటిస్తే ఆ సినిమా కచ్చితంగా బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తుందనే బలమైన నమ్మకం ట్రేడ్ వర్గాల్లో నెలకొంది, భీమ్లా నాయక్, బింబిసార, సార్, విరూపాక్ష వంటి భారీ విజయాలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్న ఈ బ్యూటీ, రీసెంట్‌గా వచ్చిన 'నారీ నారీ నడుమ మురారి' చిత్రంతో మరో అద్భుతమైన విజయాన్ని తన ఖాతాలో వేసుకుని సక్సెస్ గ్రాఫ్ ఏమాత్రం తగ్గలేదని నిరూపించింది. సినిమా ఫలితాల విషయంలో తనకున్న జడ్జిమెంట్ పక్కాగా ఉండటమే కాకుండా కథల ఎంపికలో ఆమె చూపిస్తున్న పరిణతి ఇతర హీరోయిన్లకు గట్టి పోటీనిస్తోంది, ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో అర డజనుకు పైగా చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్న సంయుక్త, షూటింగ్ విరామాల్లో సోషల్ మీడియా వేదికగా తన అభిమానులను అలరించడం ఏమాత్రం మర్చిపోవడం లేదు. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తున్నాయి, "కొంచెం సాఫ్ట్.. కొంచెం హాట్" అనే క్యాప్షన్‌తో ఆమె షేర్ చేసిన పిక్స్ చూస్తుంటే అందాల ఆరబోతలోనూ తనేం తక్కువ కాదని సంయుక్త పరోక్షంగా సందేశం పంపుతోంది. మల్లెపువ్వు లాంటి స్వచ్ఛమైన చిరునవ్వుతో పాటు ట్రెండీ అవుట్‌ఫిట్స్‌లో కనిపిస్తున్న ఆమె గ్లామర్ నెటిజన్లను కట్టిపడేస్తోంది, క్షణాల్లో వైరల్ అయిన ఈ ఫోటోలకు వేల సంఖ్యలో లైకులు మరియు 'సూపర్ హాట్', 'బ్యూటీ క్వీన్', 'నువ్వు మా లక్కీ చార్మ్' అంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. సంప్రదాయబద్ధమైన పాత్రల్లో ఒదిగిపోతూనే అవసరమైనప్పుడు మోడ్రన్ లుక్‌లో మెరుస్తూ తనలోని బహుముఖ ప్రజ్ఞను చాటుకుంటున్న ఈ ముద్దుగుమ్మ, రాబోయే రోజుల్లో మరిన్ని భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటూ టాప్ హీరోయిన్ రేసులో దూసుకుపోతోంది. సినిమా షూటింగ్‌ల ఒత్తిడిలో ఉన్నప్పటికీ తన ఫిట్‌నెస్ మరియు స్టైలిష్ లుక్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్న ఈ అమ్మడు, అటు వెండితెరపై ఇటు సోషల్ మీడియాలోనూ ఒకే రకమైన క్రేజ్‌ను మెయింటైన్ చేయడం విశేషం, మొత్తం మీద సంయుక్త మీనన్ క్రేజ్ చూస్తుంటే మరికొన్నాళ్ల పాటు టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఆమె హవా ఇలాగే కొనసాగేలా కనిపిస్తోంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం సంయుక్త మీనన్ పేరు ఒక సంచలనంగా మారింది, కేవలం అందంతోనే కాకుండా తన అద్భుతమైన నటనతో అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ హోదాను అందుకున్న ఈ కేరళ కుట్టి, ప్రస్తుతం తెలుగులో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా రాణిస్తోంది. భీమ్లా నాయక్ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టినప్పటి నుండి ఆమె కెరీర్ గ్రాఫ్ వెనక్కి తిరిగి చూసుకోనంత వేగంగా దూసుకుపోతోంది, ముఖ్యంగా బింబిసార మరియు సార్ వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టడంతో ట్రేడ్ వర్గాలు సైతం ఆమెను ఒక 'సక్సెస్ మంత్ర'గా పరిగణిస్తున్నాయి. ఆమె ఎంచుకునే కథల్లో వైవిధ్యం ఉండటమే కాకుండా, తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాలకే మొగ్గు చూపుతుండటం విశేషం, విరూపాక్ష వంటి హారర్ థ్రిల్లర్‌లో ఆమె ప్రదర్శించిన నటన విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా కథను మలుపు తిప్పే కీలక పాత్రల్లో ఒదిగిపోవడమే ఆమె విజయ రహస్యమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు, అందుకేనేమో చిన్న చిత్రాల నుండి పాన్ ఇండియా సినిమాల వరకు ప్రతి మేకర్ తన సినిమాలో సంయుక్త ఉండాలని కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ ఖాతాలో అగ్ర హీరోల సినిమాలు ఉండటమే కాకుండా, లేడీ ఓరియెంటెడ్ కథలపై కూడా దృష్టి పెట్టి తన రేంజ్‌ను పెంచుకుంటోంది, షూటింగ్స్ మధ్యలో దొరికిన విరామ సమయంలో జిమ్‌లో కష్టపడుతూ తన ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడంలో ఆమె ఎంతో క్రమశిక్షణతో ఉంటుంది. ఇక సోషల్ మీడియా విషయానికి వస్తే, తన ఫ్యాషన్ సెన్స్‌తో ఎప్పటికప్పుడు కొత్త ట్రెండ్స్ సెట్ చేస్తూ కుర్రకారును మైమరపిస్తోంది, తాజాగా షేర్ చేసిన ఫోటోషూట్‌లో అటు పద్ధతైన లుక్‌తో పాటు ఇటు స్టైలిష్ గ్లామర్‌ను బ్యాలెన్స్ చేస్తూ పోజులివ్వడం నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలు చూసిన వారంతా కేవలం 'లక్కీ బ్యూటీ' మాత్రమే కాదు, ఆమె 'టాలెంట్ బ్యూటీ' అని కూడా కామెంట్స్ చేస్తున్నారు, రాబోయే రోజుల్లో తెలుగు వెండితెరపై సంయుక్త మరిన్ని రికార్డులను సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. టాలీవుడ్ దర్శక నిర్మాతలు ఆమె డేట్స్ కోసం క్యూ కడుతుండటంతో ఆమె రెమ్యునరేషన్ కూడా భారీగా పెరిగినట్లు సమాచారం, అయినప్పటికీ ఆమె క్రేజ్ దృష్ట్యా నిర్మాతలు వెనకాడటం లేదు. మొత్తానికి అటు ప్రొఫెషనల్ లైఫ్‌లో వరుస హిట్లతో, ఇటు పర్సనల్ లైఫ్‌లో సోషల్ మీడియా సందడితో సంయుక్త మీనన్ టాలీవుడ్‌లో ఒక వెలుగు వెలుగుతోంది.

# మనవడు, మనుమరాళ్లతో చిరంజీవి..



రామ్ చరణ్, ఉపాసన దంపతులు జనవరి 31న కవల పిల్లలకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిన్నారుల నామకరణ వేడుక జరిగింది. కొణిదెల – కామినేని కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి తన మనవడికి 'శివరామ్' అని, మనుమరాలికి 'అన్వీరా దేవి' అని పేర్లు పెట్టినట్లు ప్రకటించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, చిన్నారుల పేర్ల వెనుక ఉన్న విశిష్టతను వెల్లడించారు. మెగా కపుల్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు మరోసారి తల్లిదండ్రులైన సంగతి తెలిసిందే. జనవరి 31న ఉపాసనకు కవల పిల్లలు పుట్టారు. ఒక బాబు, ఒక పాపకి జన్మనిచ్చారు. అయితే ఫిబ్రవరి 11న ఈ మెగా ట్విన్స్ బారసాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇద్దరు చిన్నారులకు పేర్లు పెట్టారు. ఇప్పటికే మెగా వారసుల పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిరంజీవి తాజాగా అధికారికంగా ప్రకటించారు. చిరంజీవి ఇన్స్టాగ్రామ్ వేదికగా మనవడు, మనుమరాలి పేర్లను వెల్లడించారు. బాబుకు శివరామ్, పాపకు అన్వీరా దేవి అని నామకరణం చేసినట్లు తెలిపారు. తన పేరు శివ శంకర వరప్రసాద్, రామ్ చరణ్ పేర్ల కలయికతో 'శివరామ్' అని పెట్టామని.. కనకదుర్గమ్మ ఆశీస్సులతో భయం లేని తత్వాన్ని, దైవిక రక్షణను సూచించేలా అన్వీరా దేవి పేరు పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నారులపై అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు. "అమితమైన ఆనందంతో, దేవుని కృపతో మా చిన్నారుల అందమైన పేర్లను ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ' శివ రామ్ కొణిదెల' & 'అన్వీరా దేవి కొణిదెల'. శివ రామ్.. ఇద్దరు ఆదర్శవంతుల లోతైన సంగమం. 'శివ' అనేది శివ శంకర వర ప్రసాద్ నుంచి ప్రేరణ పొందింది. ఇది అంతర్గత బలం, ఆధ్యాత్మిక, నిశ్చలతను ప్రతిబింబిస్తుంది. రామ్ చరణ్ లోని 'రామ్' అనే పదం నీతి, కరుణ, నైతిక ధైర్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ పేరు అంతర్గత శక్తి, బాధ్యతాయుతమైన చర్యల మధ్య సామరస్యాన్ని సూచిస్తుంది" "అన్వీరా దేవి.. దేవతా మూర్తి యొక్క అరుదైన, పవర్ ఫుల్ ఎక్స్ ప్రెషన్. కనక దుర్గా దేవి ఆశీర్వాదాల ద్వారా ప్రేరణ పొందిన అన్వీరా.. నిర్భయత, స్థితిస్థాపకత, దైవిక రక్షణను సూచిస్తుంది. ఇది ధైర్యం, అచంచలమైన బలాన్ని ప్రతిబింబించే పేరు. శివరామ్, అన్వీరా దేవి అందమైన జీవిత ప్రయాణాన్ని ప్రారంభించడానికి మేము మీ అందరి ఆశీర్వాదాలను కోరుకుంటున్నాము" అని చిరంజీవి తన పోస్టులో రాసుకొచ్చారు. ఈ సందర్భంగా కవలల బారసాల వేడుక ఫోటోను పంచుకున్నారు. కొణిదెల, కామినేని ఫ్యామిలీలు కలిసున్న ఈ పిక్ నెట్టింట సందడి చేస్తోంది. 2012లో రామ్ చరణ్ – ఉపాసన వివాహ బంధంలో అడుగుపెట్టారు. 2023లో వీరికి క్లీంకార జన్మించింది. ఇప్పుడు కవలలు జన్మించారు. చరణ్ తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమ పిల్లల పేర్లు వెల్లడించారు. శివరామ్, అన్వీరా దేవి పేర్లు పెట్టడానికి గల కారణాలను వివరించారు. "పిల్లలకు పేర్లు పెట్టడానికి నేను, ఉపాసన చాలా ఆలోచించాం. వినగానే ఆధ్యాత్మిక భావం కలిగేలా ఉండాలని భావించాం. మా అమ్మానాన్న సలహాలు తీసుకొని.. శివుడు, రాముడు పేర్లు కలిసి వచ్చేలా అబ్బాయికి శివరామ్ అని పెట్టాం. నాన్న పేరు శివ శంకర్ వర ప్రసాద్ కూడా కలిసింది. అమ్మాయి పేరు అన్వీరా దేవి. 'అన్' అంటే అపరిమితమైన, వీర అంటే ధైర్యం. దేవి అంటే దైవిక శక్తి. అపరిమితమైన ధైర్యాన్ని, దైవిక శక్తిని సూచించేలా ఈ పేరు పెట్టాం" అని రామ్ చరణ్ చెప్పారు.

# అదిరిపోయే కథ రెడీ చేసిన క్రిష్...



దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నట్టు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 'ఘాటి' ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో ఈసారి అడ్వెంచర్ జానర్‌లో ట్రెక్కింగ్ నేపథ్యంలో కథ సిద్ధం చేస్తున్నారట. ఈ చిత్రంలో ఏకంగా ఏడుగురు హీరోయిన్‌లు ప్రధాన పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. ప్రకృతి మధ్య సాగే సర్వైవల్ డ్రామాగా, ఎమోషన్స్ మేళవించి తెరకెక్కించాలనే ప్లాన్‌లో ఉన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయట. టాలీవుడ్‌లో కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే దర్శకుల్లో క్రిష్ జాగర్లమూడి పేరు ముందు వరుసలో ఉంటుంది. సామాజిక సందేశాలతో కూడిన కథలను విభిన్న కోణంలో చూపిస్తూ తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్‌ను సృష్టించుకున్నారాయన. 'గమ్యం', 'వేదం', 'కంచె' వంటి చిత్రాలతో భావోద్వేగాలను లోతుగా ఆవిష్కరించిన క్రిష్ చారిత్రక నేపథ్యంలోని 'గౌతమిపుత్ర శాతకర్ణి'తో విజువల్ గ్రాండియర్‌ను కూడా చూపించారు. కథలో బలం, పాత్రల్లో నిజాయితీ, భావాల్లో సహజత్వం ఇవన్నీ క్రిష్ సినిమాల్లోని ప్రత్యేకతలుగా చెప్పుకోవచ్చు. అందుకే ఆయన నుంచి కొత్త సినిమా వస్తుందంటే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంటుంది. అయితే గతేడాది విడుదలైన 'ఘాటి' చిత్రం ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరచడంతో క్రిష్ తదుపరి ప్రాజెక్ట్‌పై మరింత జాగ్రత్తగా దృష్టి పెట్టినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. వరుసగా పరాజయాలు పలకరిస్తుండటంతో ఈసారి పూర్తిగా భిన్నమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని ఆయన భావిస్తున్నారట. తాజా సమాచారం ప్రకారం క్రిష్ రూపొందించబోయే కొత్త చిత్రం అడ్వెంచర్ జానర్‌లో ఉండబోతోంది. ముఖ్యంగా ట్రెక్కింగ్ నేపథ్యంలో సాగే కథగా దీన్ని ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. పర్వత ప్రాంతాలు, అడవులు, సహజమైన ప్రకృతి అందాల మధ్య సాగే సర్వైవల్ డ్రామాగా ఈ కథ ఉండవచ్చని చెబుతున్నారు. కమర్షియల్ ఫార్ములాకు భిన్నంగా ప్రకృతి నేపథ్యంతో ఎమోషన్స్, అడ్వంచర్స్ మిళితమై ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందిస్తున్నారట. ఈ ప్రాజెక్ట్‌లో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే... ఏకంగా ఏడుగురు హీరోయిన్‌లు ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం. ఒక్కో పాత్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉండేలా కథను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరి రోల్ తక్కువ కాకుండా సమతూకంగా చూపించడం క్రిష్‌కి పెద్ద సవాలుగా మారనుంది. సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్న ఈ కాలంలో పాత్రల ప్రాధాన్యంపై చిన్న వివాదం వచ్చినా అది పెద్ద చర్చకు దారి తీసే అవకాశం ఉండటంతో, స్క్రిప్ట్ దశ నుంచే జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలుస్తోంది. ట్రెక్కింగ్ నేపథ్యంలోని సినిమా కావడంతో షూటింగ్ కూడా క్లిష్టంగానే ఉండనుంది. అవుట్‌డోర్ లొకేషన్లు, కఠినమైన వాతావరణ పరిస్థితులు, సాహస సన్నివేశాల చిత్రీకరణ కోసం టెక్నికల్‌గా బలమైన టీమ్ అవసరం కానుంది. అంతేకాదు విజువల్ ఎఫెక్ట్స్ వినియోగం కూడా కీలక పాత్ర పోషించే అవకాశముండటంతో బడ్జెట్ కూడా భారీగానే ఉంటుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్నట్లు సమాచారం. కథా రచనతో పాటు క్యాస్టింగ్ పనులు కొనసాగుతున్నాయని ఫిల్మ్‌నగర్ వర్గాలు చెబుతున్నాయి. క్రిష్ ప్రస్తుతం హీరోయిన్లను ఎంపిక చేసే పనిలో ఉన్నారని తెలుస్తోంది. లొకేషన్ల ఎంపిక, టెక్నికల్ టీమ్ ఫైనలైజేషన్ పూర్తయ్యాక ఈ ప్రాజెక్టుపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. మొత్తంగా 'ఘాటి' తర్వాత మరోసారి సాహసోపేతమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని క్రిష్ ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ అడ్వెంచర్ ప్రాజెక్ట్ విజయవంతమైతే ఆయనకు టాలీవుడ్‌లో మంచి కమ్‌బ్యాక్ దక్కే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com